BHARATH SAMACHAR DIGITAL

26, అక్టోబర్ 2025, ఆదివారం

భారత్ సమాచార్

అంగన్వాడి టీచర్లను సన్మానించిన కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్ లోని శాంతినగర్‌లో అంగన్వాడి టీచర్లను మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా సన్మానించారు. అంగన్వాడి కేంద్రాలు 50 సంవత్సరాలు పూర్తి కావడాన్ని పురస్కరించుకుని, విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ నాడు ప్రధాని ఇందిరా గాంధీ చొరవతో ప్రారంభమైన అంగన్వాడి కేంద్రాలు పిల్లల పెరుగుదల, తల్లుల ఆరోగ్య పరిరక్షణలో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ సూచన మేరలు జరుగుతున్నాయని తెలిపారు. అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు, తల్లులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar